# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



సంపుటి :12 సంచిక :290 మంగళవారం 16-6-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


# ఇరాన్, అమెరికా మధ్య సీజ్ ఫైర్




## నాలుగు నెలపాటు కొనసాగిన వార్

- 14 అంశాలతో కూడిన శాంతి ఒప్పందంపై 19 సంతకాలు
- పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన డీల్
- స్విట్జర్లాండ్ వేదికగా సంతకాలు చేస్తామన్న అమెరికా, ఇరాన్
- ట్రంప్ ప్రకటనతో వెంటనే తెరచుకున్న హార్మూజ్ జలసంధి
- ఇంజన్లు స్టార్ట్ చేయండి.. ఆయిల్ కంపెనీలకు ట్రంప్ పిలుపు
- యుద్ధం ముగియడంతో ఆయిల్ ధర భారీగా పతనం

ప్రపంచ దేశాలను నాలుగు నెలలుగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న అమెరికా, ఇరాన్ యుద్ధానికి బ్రేక్ పడింది. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పాకిస్థాన్ ప్రధాని మెహబాజ్ విడివిడిగా అధికారికంగా ధృవీకరించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించాలని, యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని ఈ డీల్ ఎంతో సహాయపడుతుందని ట్రంప్ తన బ్రైట్ నోట్ ద్వారా వెల్లడించారు. ఈ నెల 19న స్విట్జర్లాండ్ వేదికగా ఈ చారిత్రాత్మక ఒప్పందం అధికారికంగా సంతకాలు జరగనున్నాయి.

2 లో



## తెలంగాణలో 19 నుంచి
# భారీ వర్షాలు

- ఉన్నతాధికారులు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష
- వాతావరణ హెచ్చరికలపై నిరంతర నిఘా ఉంచాలి
- విపత్తు నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధం
- భారీ వర్షాలు కురిసే ప్రాంతాలను ముందే గుర్తించండి
- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ లక్ష్యం
- వర్షాకాలం ముగిసే వరకు రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం
- క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా

-మిగతా 2 లో



## విదేశంలో..
# వందేమాతరం

- స్లోవేకియా చేరుకున్న ప్రధాని మోదీ
- భారత దేశ గీతాలాపనతో స్వాగతం
- ఆ దేశ అధ్యక్షుడు పీటర్తో చర్చలు
- వాణిజ్యం, సాంకేతికతలో పరస్పర సహకారం
- ఎట్టుబడులే లక్ష్యంగా మోదీ, పీటర్ మధ్య చర్చలు
- ఎక్స్‌లో వివరాలు పోస్టు చేసిన ప్రధాని

న్యూఢిల్లీ
యూరప్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం స్లోవేకియా చేరుకున్నారు. మోదీ రాక సందర్భంగా అక్కడి మహిళలు ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ సాదరంగా స్వాగతించారు. ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినీతో మోదీ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, సాంకేతికతలో పరస్పర సహకారం, పెట్టుబడులే లక్ష్యంగా మోదీ, పీటర్ నడుమ చర్చలు సాగనున్నాయి. కాగా, దేశ రాజధాని బ్రటిస్లావా చేరుకున్న మోదీ రెండు రోజుల బస చేయనున్నారు. తన పర్యటనతో భారత్ – స్లోవేకియా సంబంధాలు మెరుగుపడతాయని ప్రధాని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## మెట్రో విస్తరణకు బీజేపీ, బీఆర్ఎస్
# అడ్డంకులు

### కేసీఆర్, కేటీఆర్‌ల డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి రాజకీయం!

- కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహకారం
- గుజరాత్, ఆంధ్రాకు నిధులిచ్చి.. హైదరాబాద్‌కు మొండిచేయి
- ఎల్ అండ్ టీ రుణ బదిలీని అడ్డుకున్న కిషన్‌రెడ్డి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులుండవనే బీజేపీ భయం
- మెట్రో నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానిస్తాం
- ఎన్నికల సాయానికి బీజేపీ చెల్లిస్తున్న 'గురుదక్షిణ'
- మోదీ హామీల అమలుపై చర్చకు రేవంత్ రెడ్డి సవాల్
- ప్రధాని సూచనలను కేంద్రమంత్రే తుంగలో తొక్కుతున్నారు!

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిర్లక్ష్యం, రాజకీయ కారణాల వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని విమర్శించిన ఆయన, మెట్రో విస్తరణకు అవసరమైన నిధులు, అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణపై వివక్ష కొనసాగితే ప్రజల ముందే కేంద్రాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.



2 లో

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

- ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం
- లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు
- హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ
- ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్న ఆంధ్రప్రదేశ్
- ఎపిని సందర్శించండి..పెట్టుబడులు పెట్టండి
- సింగపూర్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ



2 లో



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే
# ప్రోత్సాహం

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

హైదరాబాద్,
రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో

# యువత కలలపై కేంద్రం దెబ్బ!



- వరుస లీకేజీలపై రాహుల్ ఫైర్
- ఏళ్ల శ్రమను బుడిదపాలు చేస్తున్నారు!
- పరిపాలనా వైఫల్యంతోనే నిరుద్యోగం
- జూలై 14 వరకు దేశవ్యాప్త ఆందోళనలు
- బుధవారం 'కోటా'లో భారీ నిరసన

న్యూఢిల్లీ
దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామకాల్లో ఆలస్యాన్ని నిరసిస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిరసన చేపట్టనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో

-మిగతా 2 లో



# తెలంగాణలో మ్రోగిన బడిగంటలు

- మళ్లీ రోడెక్కిన స్కూల్ బస్సులు, ఆటోలు
- విద్యార్థులకు ఉపాధ్యాయుల ఘన స్వాగతం
- తొలిరోజే ఉచిత పాఠ్యపుస్తకాలు, అల్పాహారం పంపిణీ
- హాజరు శాతంపై 'అమావాస్య' సెంటిమెంట్ ప్రభావం

హైదరాబాద్,
వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్‌మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు..

-మిగతా 2 లో

## సింగరేణిని ప్రైవేట్ పరం
# చేసే కుట్రలు

### రూ. 50 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఓపెన్ కాస్ట్‌ల విస్తరణతో సంస్థకు తీరని నష్టం
- వారసత్వ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం
- కాసిపేటలో వారం రోజుల 'బొగ్గుబాయి బాట' ప్రారంభం
- కూలీలతో కలిసి భూగర్భ గనిలోకి వెళ్లిన కవిత
- కార్మికులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- హెచ్ఎమ్ఎస్‌తో కలిసి ఉమ్మడి పోరాటానికి పిలుపు
- బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత



మంచిర్యాల,
సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో

# విదేశంలో.. వందేమాతరం

మొదటి తరువాయి

"రాజధాని బ్రటిస్లావా చేరుకున్నా. భారత్ – స్లోవేకియా మధ్య సంబంధాల బలోపేతానికి, కొత్త వ్యాపారాలు, సహకారం వంటివి సాధ్యపడేందుకు ఈ పర్యటన దోహదపడనుంది. అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినీ, ప్రధాని పికోతో ఫలవంత మైన చర్చలు జరపాలని భావిస్తున్నా" అని ప్రధాని ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించారు. స్లోవేకియాకు 1993లో స్వతంత్రం వచ్చాక ఆ దేశానికి వెళ్ళిన మొదటి భారత ప్రధాని మోదీనే కావడం విశేషం.

# తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

మొదటి తరువాయి

ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# యువత కలలపై కేంద్రం దెబ్బ!

మొదటి తరువాయి

ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా మొదట రాజస్థాన్‌లోని కోట పట్టణంలో రాహుల్ ఆందోళన చేపట్టనున్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విద్యార్థులు, యువత, నిరుద్యోగులు తరలిరావాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఈ నెల 17, బుధవారం నాడు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ నేతలు, విద్యార్థి సంఘాల నేతలు పాల్గొంటారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. దేశంలోని విద్యార్థులు, యువత, నిరుద్యోగుల కలల్ని కేంద్రం అణిచివేస్తోందన్నారు. యువతకు సమాన అవకాశాలు అందడం లేదని, పరీక్షల నిర్వహణలో అస్థిరత వల్ల ఏళ్లతరబడి విద్యార్థుల శ్రమ, సాధన వృథాగా పోతున్నాయన్నారు. వ్యవస్థలో వైఫల్యం, నియామకాల్లో లోపాల కారణంగా ఎందరో నిరుద్యోగులు, ఆశావహులు ఇబ్బందులు పడుతున్నారని రాహుల్ విమర్శించారు. పేపర్ లీక్ కావడం, మళ్లీ పరీక్ష నిర్వహించడం, నియామక ప్రక్రియ ఆలస్యం కావడం పరిపాలనా వైఫల్యంకంటే.. యువత భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. ఈ పరీక్షల కోసం వాళ్లు ఏళ్లతరబడి కఠోర సాధన చేస్తారని గుర్తు చేశారు. అంత కష్టపడ్డ వారు అవకాశాలు పొందలేక.. నిరాశ, నిస్పృహలోకి వెళ్తున్నారని రాహుల్ గుర్తు చేశారు. అధికారంలో ఉన్నవాళ్లు వీటిని వినలేనప్పుడు.. ప్రజలు తమ గొంతుకను మరింత గట్టిగా వినిపించాలి. సమష్టిగా స్పందించాలి" అని రాహుల్ కోరారు. దేశ యువత కోసం, వారి భవిష్యత్ కోసం ఈ ఉద్యమాన్ని నడుపుతున్నట్లు రాహుల్ వెల్లడించారు. జూలై 14 వరకు రాహుల్ పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

మొదటి తరువాయి

అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్–1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం కలిసి పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను. గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసాధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రో÷–డడెక్కి పోరాడాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండిపడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన స్కూళ్లు, వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్‌ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే.. కార్మికుల రక్షణ కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం 'తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హక్కుల కోసం హెచ్.ఎమ్.ఎస్. అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి టిఆర్ఎస్. సంయుక్తంగా, రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు.

# తెలంగాణలో మ్రోగిన బడిగంటలు

మొదటి తరువాయి

ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న బుధవారం, 19న శుక్రవారం ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

# ఇరాన్, అమెరికా మధ్య సీజ్ ఫైర్

**-14 అంశాలతో కూడిన శాంతి ఒప్పందంపై 19 సంతకాలు**
**-పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన డీల్**
**- స్విట్జర్లాండ్ వేదికగా సంతకాలు చేస్తామన్న అమెరికా, ఇరాన్**
**- ట్రంప్ ప్రకటనతో వెంటనే తెరచుకున్న హార్ముజ్ జలసంధి**
**- ఇంజన్లు స్టార్ట్ చేయండి.. ఆయిల్ కంపెనీలకు ట్రంప్ పిలుపు**
**-యుద్ధం ముగియడంతో ఆయిల్ ధర భారీగా పతనం**



న్యూఢిల్లీ

**పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వం**

ఈ సుదీర్ఘ యుద్ధాన్ని ఆపడానికి పొరుగు దేశాలైన పాకిస్థాన్, ఖతార్ కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి. రెండు దేశాల ప్రధానులతో మాట్లాడి యుద్ధ విరామకు ఒప్పించాయి. ఈ డీల్ ప్రకారం లెబనాన్ ప్రాంతంతో సహా అన్ని వైపులా జరుగుతున్న సైనిక చర్యలను తక్షణమే, శాశ్వతంగా నిలిపివేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ప్రపంచ వాణిజ్య నీతి అత్యంత కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ జల సంధిని అన్ని రకాల అంతరాయం లేకుండా 30 రోజుల్లోగా పూర్తిగా తెరిచేందుకు ఇరాన్ ఒప్పుకుంది. దీనికి బదులుగా ఇరాన్ ఒకేసారిపై విధించిన నాకాబందీని అమెరికా వెంటనే తొలగించింది.

**అంగీకారం కుదిరిన 14 ముఖ్యమైన అంశాలు**

ఇరాన్ అధికారిక వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతి ఒప్పందంలో 14 ప్రధానాంశాలపై ఇరు దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. వాటి ప్రకారం.. యుద్ధాన్ని వెంటనే ముగించడం, ఇరాన్ అంతర్గత విషయంలో అమెరికా జోక్యం చేసుకోకపోవడం, ఇరాన్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకోవడం జరుగనుంది. అలాగే ఇరాన్ ఆయిల్ విక్రయాలపై ఉన్న ఆంక్షలను సడలించి, ఆ డబ్బును ఇరాన్ తిరిగి పొందేలా చూస్తారు. వీటితో పాటు యుద్ధంలో దెబ్బతిన్న ఇరాన్ పునర్నిర్మాణం కోసం అమెరికా, దాని మిత్రదేశాలు కలిసి దాదాపు 300 బిలియన్ డాలర్లు (సుమారు ?25 లక్షల కోట్లు) ఆర్థిక సహాయాన్ని అందించనున్నాయి. ఇరాన్ అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం తాము ఎప్పటికీ అణు ఆయుధాలను తయారు చేయబోమని హామీ ఇచ్చింది. అలాగే అమెరికా బ్యాంకుల ద్వారా ఫ్రీజ్ అయిన ఇరాన్కు చెందిన 24 బిలియన్ డాలర్ ఆస్తులను విడుదల చేస్తానని ఇరాన్కు హామీ ఇచ్చారు. చర్చలు జరుగుతున్న 60 రోజుల పాటు అమెరికా ఎలాంటి కొత్త ఆంక్షలు కానీ, సైనిక చర్యలు కానీ చేపట్టకూడదు. ఈ 14 అంశాలపై ప్రాథమిక అవగాహన కుదిరినప్పటికీ, కొన్ని కీలకమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా ఇరాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన యురేనియం నిల్వలను పూర్తిగా నాశనం చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే.. ఇరాన్ మాత్రం ఆ యురేనియంను నాశనం చేయకుండా, తక్కువ సంధత కలిగిన రూపంలో తమ దేశంలోనే ఉంచుకోవడానికి అనుమతించాలని కోరుతోంది. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య స్పష్టత రాలేదు. ఇరాన్ విదేశాంగ మంత్రి కాతేం గరీబాఖానీ మాట్లాడుతూ.. అమెరికా ఈ 60 రోజుల్లో తన వాగ్దానాలను ఎలా నిలబెట్టుకుంటుందో చూసిన తర్వాతే తాము తుది ఒప్పందంపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

**సంకతాల వేడుకకు డోనాల్డ్ ట్రంప్ వెళ్తారా?**

నిమిషంలో ఈ కార్యక్రమానికి వచ్చే ఛాన్స్ ఉందని సంకేతాలు ఇచ్చారు. కానీ భద్రతా కారణాల దృష్ట్యా, ఫ్రాన్స్‌లో జరగబోయే జీ7 సదస్సు షెడ్యూల్ కారణంగా దీనిపై ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలేదు. సాధారణంగా అమెరికా సెనేట్ సిబ్బంది నిబంధన ప్రకారం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఇద్దరూ ఒకేసారి విదేశీ పర్యటనలకు వెళ్ళకూడదు. కాబట్టి ట్రంప్ లేదా జెడి వెన్స్‌లలో ఎవరో ఒకరు మాత్రమే స్విట్జర్లాండ్ వెళ్లే అవకాశం ఉంది.

మరోవైపు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ఈ ఒప్పందంపై స్పందించారు. ప్రపంచశాంతికి అత్యంత కీలకమైన హాట్ టాపిక్ అయిన ఇరాన్ తో తెరదించామని, ఆశించిన ఫలితం పూర్తిగా లభించిందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌పై విధించిన ఎగుమతి వాణిజ్య దిగ్బంధనాన్ని పూర్తిగా తొలగిస్తున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలు వాణిజ్య ఉద్రేకం ఎడతెగలేదు.. అతి తక్కువ ఎందుకు? మీ పిడికిలి స్టార్ట్ చేయండి.. ఆయిల్ తెరకనిపించు మొదలుపెట్టండి అంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో జోష్ నింపింది.

**ఆయిల్ ధరలు పతనం..**

ఈ శాంతి ఒప్పందంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉండున్నావని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. యుద్ధం ముగిసి, వాణిజ్య మార్గాల తెరుచుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా వ్యాపార వాణిజ్యాలు మళ్ళీ పుంజుకున్నాయి. కాగా, సోమవారం అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. దాదాపు 4 శాతం మేర తగ్గాయి. నిన్నటి వరకు 112 డాలర్లుగా ఉన్న బ్యారెల్ ధర ఒక్కసారిగా 84 డాలర్లకు పడిపోయింది.. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గుతుందని భావిస్తున్నారు.

# మెట్రో విస్తరణకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకులు

- కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహకారం
- గుజరాత్, ఆంధ్రాకు నిధులిచ్చి.. హైదరాబాద్‌కు మొండిచేయి
- ఎల్ అండ్ టీ రుణ బదిలీని అడ్డుకున్న కిషన్‌రెడ్డి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులుండవనే బీజేపీ భయం
- మెట్రో నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానిస్తాం
- ఎన్నికల సాయానికి బీజేపీ చెల్లిస్తున్న 'గురుదక్షిణ'
- మోదీ హామీల అమలుపై చర్చకు రేవంత్ రెడ్డి సవాల్
- ప్రధాని సూచనలను కేంద్రమంత్రే తుంగలో తొక్కుతున్నారు!



హైదరాబాద్

మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్–1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్–2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్–2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్–2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి



అమరావతి

ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్నామని వివరించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో అపార అవకాశాలు ఉన్నాయని... ప్రొడక్షన్‌లో కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. 'ఏపీని సందర్శించండి... రాష్ట్రంలో ఉన్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టండి' అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గూగుల్ క్లౌడ్ ఆసియా–పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని సీఎం కోరారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తిమంతం చేసేందుకు ఆధునిక క్లౌడ్ సాంకేతికతల వినియోగంపై చర్చించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

మొదటి తరువాయి

ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సాహకాలని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణను అధిక విలువ కలిగిన వరి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. రైతు ఆదాయం పెంపు, మార్కెట్ అనుసంధానానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామని అన్నారు. రైతులకు మెరుగైన ధరలు వచ్చేలా మార్కెట్ డిమాండ్ ఆధారిత వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు.


## సీఎం విజయ్ బర్త్‌డే రోజున కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నై:--15జూన్ జర్నలిస్టు డైరీ**
తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ తన పుట్టిన రోజున కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. జూన్ 22వ తేదీన ఆయన జన్మదినోత్సవం జరుపుకోనున్నారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త తరహా రేషన్ కార్డులను అందివ్వనున్నారు. ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారుల ప్రకారం.. ఇప్పటికే సుమారు 46 వేల కొత్త రేషన్ కార్డులను ప్రింట్ చేశారు. వాటిని పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి సుమారు 2.25 లక్షల మంది కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే తొలి దశలో 46 వేల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. పెరంబదూర్‌లో జరిగిన బర్త్‌డే కార్యక్రమంలో సీఎం విజయ్ కొత్త రేషన్ కార్డులను డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు. సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించేందుకు టీవీకే భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## పాకిస్థాన్‌లో కూలిన శిక్షణ విమానం..

**- ఇద్దరు పైలట్లు మృతి**




**ఇస్లామాబాద్: -15జూన్ జర్నలిస్టు డైరీ**
పాకిస్థాన్ వైమానిక దళాని కి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్సులోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. రొటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారి తీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ తాహా అబ్బాస్ గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్ మృతుల పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీతో పాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు. వారం క్రితమే పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ వద్ద సాంకేతిక లోపం వల్ల కూలిన విషయం తెలిసిందే. జూన్ 10వ తేదీన జరిగిన ఆ ఘటనలో 22 మంది సిబ్బంది మృతిచెందారు. ఆ ఘటన పట్ల కూడా దర్యాప్తునకు ఆదేశించారు. పాకిస్థాన్‌లో ఇటీల ఆ దేశ సైన్యానికి చెందిన హెలికాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూలాయి.

## ప్రారంభమైన నోయిడా ఎయిర్‌పోర్టు..

**- టేకాఫ్ తీసుకున్న ఇండిగో విమానం**



**నోయిడా:--15జూన్ జర్నలిస్టు డైరీ**
నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం అధికారికంగా ప్రారంభమైంది. లక్నో నుంచి ప్రయాణికులతో తొలి ఇండిగో విమానం చేరుకున్నది. ఆ తర్వాత లక్నోకు ఫ్లయిట్ టేకాఫ్ తీసుకున్నది. జీవార్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆ విమానంలో ప్రయాణం చేశారు. ఎయిర్‌పోర్టు తొలి దశ అభివృద్ధి పనుల కోసం జీవార్ ప్రాంత రైతుల భూముల్ని తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు విమానంలో ప్రయాణించే అవకాశాన్ని కల్పించారు. లక్నోలోని చౌదరీ చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 7.12 నిమిషాలకు విమానం టేకాఫ్ తీసుకున్నది. ఆ తర్వాత 7.58 నిమిషాలకు ఆ విమానం నోయిడాలో ల్యాండ్ అయినట్లు అధికారులు చెప్పారు.యూపీ, ఎన్సీఆర్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేందుకు నోయిడా విమానాశ్రయాన్ని స్టార్ట్ చేశారు. ఇక నోయిడా విమానాశ్రయం నుంచి 8.19 నిమిషాలకు విమానం టేకాఫ్ తీసుకున్నది. జీవార్ ఎమ్మెల్యే ధీరేంద్ర సింగ్‌తో పాటు ఇతర అధికారులు ఆ విమానంలో ప్రయాణించారు. వ్యాపారులకు, విద్యార్థులకు, ప్రొఫెషనల్స్‌కు కొత్త విమానాశ్రయం లబ్ధి చేకూరుస్తుందని అధికారులు చెప్పారు. చండీఘడ్, అమృత్‌సర్, జమ్మూ, ధర్మశాలకు చెందిన ప్రయాణికులు.. నోయిడా విమానాశ్రయాన్ని వాడుకునే వీలు ఉంది.

# భారత ఆర్థికవ్యవస్థ సంతృప్తికరంగానే ఉంది..

**న్యూఢిల్లీ -15జూన్ జర్నలిస్టు డైరీ**
భారత ఆర్థికవ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026' లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి' అని అన్నారు.కేవలం ఆర్థికవృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన




మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదని, వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్రమంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు.

# కేరళలో నిపా వైరస్ కలకలం..

**అప్రమత్తమైన తమిళనాడు సర్కారు**

**న్యూఢీల్లి --15జూన్ జర్నలిస్టు డైరీ**
పొరుగు రాష్ట్రమైన కేరళ లోని కోజికోడ్ లో నిపా వైరస్ అనుమానిత కేసు నమోదు కావడంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి వ్యాపించకుండా నిరోధించేందుకు కేరళ-తమిళనాడు సరిహద్దుల్లోని నీలగిరి జిల్లా యంత్రాంగం నిఘా చర్యలను చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా జరిగే రాకపోకల దృష్ట్యా ముందు జాగ్రత్తగా సరిహద్దులను అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య తన్నేరు ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు.తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ వంటి కీలక సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు,




పర్యాటకులలో నిపా వైరస్ లక్షణాలు ఉన్నాయా.. లేదా..? అని నిశితంగా స్క్రీనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార, ఉపాధి నిమిత్తం ప్రతిరోజూ కేరళకు వెళ్లి వచ్చే సరిహద్దు గ్రామాల ప్రజలు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులను యంత్రాంగం అప్రమత్తం చేసింది. నిపా వైరస్ లక్షణాలతో కూడిన ఏ ఒక్క అనుమానిత కేసు వచ్చినా వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని వైద్య సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేరళ నుంచి వచ్చే వారికి జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఇప్పటివరకు ఎలాంటి నిపా వైరస్ ముప్పు నిర్ధారణ కాలేదని, ఈ చర్యలన్నీ కేవలం ముందస్తు జాగ్రత్తలు మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు. కేరళలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం సమీక్షిస్తున్నామని, జిల్లా యంత్రాంగం ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధతతో ఉందని తెలిపారు.

# కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు..

**- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల తరలింపు**

**న్యూఢీల్లి -15జూన్ జర్నలిస్టు డైరీ**
కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. వారిని రిసార్ట్‌కు తరలించేందుకు సన్నద్ధమైంది జూన్ 18న కర్ణాటకలోని ఏడు శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఐదుగురు అభ్యర్థులైన బీకే హరిప్రసాద్, తిప్పనప్ప కామక్నూర్, పీవీ మోహన్, శివన్న బీఎస్, వినయ్ కార్తీక్ ప్రకాష్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. గోవిందరాజును జేడీ(ఎస్) నామినేట్ చేయగా లింగరాజ్ పాటిల్, రఘు ఆర్‌ను బీజేపీ బరిలోకి దింపింది. దీంతో ఏడు స్థానాలకుగాను ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.కాగా,



కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం 222 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి ప్రతి అభ్యర్థికి 28 ఓట్లు అవసరం. ప్రస్తుత సభ్యుల సంఖ్యా బలం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ నాలుగు, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకునే అవకాశమున్నది. అయితే ఏడవ స్థానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కార్తిక్ ప్రకాష్, జేడీ(ఎస్) అభ్యర్థి గోవిందరాజు మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. దీంతో క్రాస్ ఓటింగ్ కీలక అంశంగా మారనున్నది. మరోవైపు కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. క్రాస్ ఓటింగ్‌ను నివారించడం, ప్రత్యర్థి పార్టీల ఫిరాయింపు ఆరోపణలను తిప్పికొట్టేందుకు ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలించేందుకు సిద్ధమైంది. జూన్ 16 నుంచి జూన్ 18న పోలింగ్ జరిగే వరకు బెంగళూరుకు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండర్లా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాంగణంలోని టెర్రియా రిసార్ట్‌లో ఎమ్మెల్యేలను ఉంచనున్నారు. జూన్ 18న వారిని నేరుగా అసెంబ్లీకి తరలించి ఓటు వేయించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# కెనడాలో మారిన ఇమ్మిగ్రేషన్ రూల్స్..

**విదేశీ విద్యార్థులకు షాక్..!**

**న్యూఢీల్లి -15జూన్ జర్నలిస్టు డైరీ**
కెనడా లో చదువుకుని అక్కడే శాశ్వత నివాసం పొందాలని భావించే వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు మానిటోబా ప్రావిన్స్ (మ్ఖిఅఠ్శీమ్ఖి ్రాతీశీజఱఅఎవ) ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక నేరుగా పర్మినెంట్ రెసిడెన్సీ పొందేందుకు ఉపయోగపడుతున్న కీలక ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కెనడా ప్రభుత్వం విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వలసదారుల విషయంలో నిబంధనలు కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.మానిటోబా ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ కింద అమల్లో ఉన్న 'కెరీర్ ఎంప్లాయ్‌మెంట్ పాత్‌వే' ను వెంటనే అమల్లోకి వచ్చేలా రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు మానిటోబాలో కనీసం ఏడాదిపాటు చదివి, అర్హత కలిగిన ఉద్యోగం సంపాదిస్తే పీఆర్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ముఖ్యంగా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగించుకునేవారు. ఇప్పుడు ఆ




అవకాశం లేకపోవడంతో విద్యార్థులు ఇతర ఇమ్మిగ్రేషన్ మార్గాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇకపై చదువు మాత్రమే సరిపోదని, స్థానిక ఉద్యోగ అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని మానిటోబా స్పష్టంచేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్కిల్డ్ వర్కర్ ఇన్ మానిటోబా' ప్రోగ్రామ్ కింద కనీసం ఆరు నెలలు ఒకే యజమాని వద్ద పూర్తి స్థాయి ఉద్యోగం చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది. అంటే విద్యార్హతలకంటే ఉద్యోగ అనుభవం, స్థానిక కార్మిక మార్కెట్‌తో అనుసంధానం కీలకంగా మారనున్నాయి. భారతీయ విద్యార్థులపై ఈ నిర్ణయం ప్రత్యేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మానిటోబాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. తక్కువ జీవన వ్యయం, మంచి విద్యాసంస్థలు, సులభమైన పీఆర్ అవకాశాల కారణంగా చాలా మంది ఈ ప్రావిన్స్‌ను ఎంచుకుంటున్నారు. అయితే తాజా నిర్ణయంతో కెనడాలో స్థిరపడాలనుకునే విద్యార్థులు ఇకపై చదువుతోపాటు ఉద్యోగ అనుభవం సంపాదించడంపైనా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# గఫుర్ నగర్ కాలనీలో నెలకొన్న ఇన్ లెట్ సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పరిశీలించిన గాంధీ




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ) :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీలో నెలకొన్న ఇన్ లెట్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను డీసి బాలకృష్ణ, సిఎంసి ఇంజనీరింగ్ విభాగం మరియు ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పియెసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... గఫుర్ నగర్ కాలనీ యొక్క ఇన్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఇన్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన, చెత్త చెదరం వచ్చి చేరడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, వరద నీరు సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని , ఇన్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు.

వర్షాకాలంలో కాలనీ ముంపుకు గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వరద నీరు సాఫీగా సాగేలా చూడలని, ముంపు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా ఇన్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని , అవసరమున్న చోట మ్యాన్ హెల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు.కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని,ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానాని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సిఎంసీ ఈఈ గోవర్ధన్, ప్రాజెక్ట్ డీఈ ధీరజ్, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులను పరిశీలించిన గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ) :** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (చీ౬65) పిజెఆర్ రోడ్డు నుండి అపర్ణ వరకు రూ.90.00 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు నిర్మాణం పనులను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారి( చీ౬ 65 ) నుండి పిజెఆర్ రోడ్డు అపర్ణ వరకు రూ. 90 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు మరమ్మత్తుల పనులు ఈ రోజు ప్రారంభమైనవి అని తెలియచేసారు. కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, దీ రోడ్డు పనుల వలన ప్రయాణికులకు ,వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గునని, ప్రయాణం సాఫీగా సాగునని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు.

సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, దీ రోడ్డు పనులను నాణ్యత ప్రమానాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ట్రాఫిక్ రహిత , సుఖవంతమైన , మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందానగర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా లో ఫుట్‌బాల్ సందడి యువతకు పరమేశ్వర్ రెడ్డి ప్రోత్సాహం




**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)** కాప్రా డివిజన్ వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత గల ఫుట్‌బాల్ క్రీడలో కోచింగ్ తీసుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు. క్రీడలు యువత మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి. యువత పెడదారి పట్టకుండా క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాప్రా డివిజన్‌లో ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని గెలీలియో కాలనీ, వల్లువర్ నగర్, కందిగూడాలలో 10 కోట్లతో అత్యాధునిక హంగులతో ఫుట్‌బాల్ క్రీడా మైదానాలు నిర్మించనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడని, ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ లభించాలనే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో అంతర్జాతీయ క్రీడాకారులతో మ్యాచ్ నిర్వహించి, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ రాజేందర్ ని పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ అకాడమీ సభ్యులు ఎంపిఆర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎక్స్-సర్వీస్‌మెన్ విభాగం చైర్మన్ పి. రాజేంద్రన్, విజయ్ రెడ్డి, జాతీయ కార్యదర్శి ఒ జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పి. ధర్మేందర్, టిఎఫ్ఎ లైసెన్స్‌డ్ కోచ్ పి.డి. ఇమ్మాన్యుయేల్, ఫుట్‌బాల్ కోచ్ వి. శివకుమార్, ప్రధాన కార్యదర్శి పి. గుణశేఖర్, సీనియర్ నాయకులు ఎం. రాజు, పి. రాజశీలన్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, పూర్ణ యాదవ్, కొబ్బనూరి నాగరాజు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ నాయకులు , పడమటి మల్లారెడ్డి, బాబురావు, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, గుణశేఖర్, రాకేష్ యాదవ్, మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, రాజశీలన్, కౌకుంట్ల ప్రకాష్ రెడ్డి, అజీజ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేయాలి...

**- డిసికి వినతిపత్రం...**



**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)** గ్రామాలకు వెళ్ళే వివిధ రహదారులు అధ్వాన్నంగా తయారు అయ్యాయని, తక్షణమే మరమ్మత్తులు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ, బీజేపీ కిసాన్ మోర్చా మేడ్చల్ రూరల్ ఆధ్వర్యంలో సోమవారం ఘట్కేసర్ సర్కిల్ ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. బోగారం నుండి రాంపల్లి వరకు గుంతలమయమైన రోడ్డు కారణంగా ప్రజలు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కీసరలో ఎస్సీ శ్మశానంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..

**- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం....**





**నాగారం, జూన్ 15:- (జర్నలిస్ట్ డైరీ)** కీసర డివిజన్1 కీసర గ్రామం ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కొరకు సోమవారం మరోసారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చిన కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు తుడుం శ్రీనివాస్ శ్రీనివాస్. ఈ క్రింద డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కీసర ఎస్సీ శ్మశాన వాటికలోని స్నానాల గదులు అసంపూర్తిగా ఉన్నాయి, మహిళలతో పాటు ఇతరులు సురక్షితంగా ఉపయోగించుకునే పరిస్థితులు లేవు, ఫలితంగా వారు బహిరంగంగా స్నానం చేయవలసి వచ్చి ప్రజారోగ్యం, గౌరవం విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.


శ్మశాన వాటిక పరిధిలో పర్యావరణ పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం కావాలి.

శ్మశాన వాటిక దగ్గర ఒక వేయిటింగ్ రూమ్ / షెడ్, తాత్కాలిక విధులు నిర్వహించే సేవా సౌకర్యాలు మరియు పరిశుభ్రత కోసం అవసరమైన బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (నీటి సరఫరా, డ్రైనేజ్, శానిటేషన్) ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాం. కరెంట్ వ్యవస్థ లేక హైమాస్ట్ లైట్లు లేక అనేక అవస్థలు పడుతున్నారు. వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని.

ఈ విషయాన్ని గత మూడు నెలలుగా సంబంధిత అధికారులకు తెలియజేశాము. కానీ ఇంతవరకు తగిన చర్యలు తీసుకోలేదు కావున దయచేసి గౌరవప్రదంగా అంత్యక్రియల ఎస్సీ స్మశాన వాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, అలాగే అక్కడ ఉన్న ప్రస్తుత స్మశాన వాటికలో ఉన్న ప్రస్తుత ఫోటోలు గతంలో ఇచ్చిన అర్జీలు ఇవ్వడం జరిగింది వెంటనే కీసర ఎస్సి స్మశాన వాటిక ను పర్యవేక్షించి వెంటనే పైన తెలిపిన సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ):** మొయినాబాద్ మండల పరిధిలోని నదీమ్ నగర్ గ్రామంలోని కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తలకు,బెడ్ షీట్స్ ఇచ్చారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులు విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ పట్నం మహేంద్ర రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ఇంచార్జి భీం భరత్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## జాతీయ స్థాయి ఫిన్‌స్విమ్మింగ్ పోటీలలో రజత పతకం సాధించిన చదల్ల వెంకట మణిధర్ రావు ను అభినందించిన గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ) :**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కి చెందిన శ్రీధర్ రావు కుమారుడు , యువ ఈతగాడు చదల్ల వెంకట మణిధర్ రావు జాతీయ స్థాయి ఫిన్‌స్విమ్మింగ్ పోటీలలో రజత పతకం సాధించి, 2026 సి-మాస్ వరల్డ్ ఫిన్‌స్విమ్మింగ్ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కు అర్హత సాధించిన శుభసందర్భంగా శాలవతో సత్కరించి అభినందనలు తెలియచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..... మన నియోజకవర్గానికి చెందిన చదల్ల వెంకట మణిధర్ రావు జాతీయ స్థాయి ఫిన్‌స్విమ్మింగ్ పోటీలలో రజత పతకం సాధించి, 2026 జపీూా వరల్డ్ ఫిన్‌స్విమ్మింగ్ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కు అర్హత సాధించడం ఎంతో ఆనందకరం మరియు గర్వకారణం అని తెలియచేసారు.
ఈ ప్రతిష్టాత్మక ప్రపంచ ఛాంపియన్‌షిప్ జూన్ 22 నుంచి 29 వరకు రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని ఇంచియన్ నగరంలో జరగనుంది.ముఖ్యంగా, ఈ ఛాంపియన్‌షిప్‌కు భారతదేశం మొత్తం నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా మణిధర్ రావు నిలవడం గొప్ప విశేషం అని , ఎంతోమందికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు.ఈ విజయంతో తెలంగాణ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత ఎత్తుకు తీసుకెళ్లిన మణిధర్ రావుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ప్రపంచ వేదికపై భారతదేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము అని, భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.

## కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం

**- విద్యార్థులకు పూలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)**
నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూల కార్పెట్ పై పూలు చల్లుతూ స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అదే విధంగా ఈ సంవత్సరం జరిగిన ఎస్ఎస్సీ పరీక్షలలో కుషాయిగూడ జెడ్పి స్కూల్ విద్యార్థినికి 560/600 మార్కులు రావడం అలాగే మిగితా విద్యార్థులు చాలామంది 500 కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించందం చాలా ఆనందంగా ఉందని ఈ ఫలితాలలో ఈ స్కూల్ టీచర్స్ కృషి కూడా చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్ , స్కూల్ పేరెంట్స్ మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్ లో బిఎల్ఎలు పారదర్శకంగా పని చేయాలి....

**- బిజెపి నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్...**



**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)**
సర్ కార్యక్రమంలో బిఎల్ఓలు పారదర్శకంగా పనిచేయాలని ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం ఉప్పల్ లోని తన గృహంలో శక్తి కేంద్రంలో బిఎల్ఎ2లో 287, 288, 289, 290ల బిఎల్ఎల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ ను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న నేపథ్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలో**
**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ) ;**
రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లను డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం నిర్మించి వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడు షాద్నగర్ పట్టణంలోని యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా 12 వ మహాసభలకు హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భూమిలేని పేదలకు సంవత్సరానికి 12,000 ఇవ్వాలని రైతుబంధు పూర్తిస్థాయిలో వేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం గడ్చిన 12 సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని పోరాటాలకు సమయసం చేయడం కోసం కార్మిక కర్షిక మైత్రితో ఈ యొక్క బీజేపీ ప్రభుత్వం 29 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చి కార్మిక వ్యతిరేక విధానా లను అవలంబిస్తా ఉంది రైతందానికి వ్యతిరేకంగా రైతు చట్టాలను తీసుకొచ్చి రైతుల మెడలకు ఉరితాలుగా బిగిస్తున్న బిజెపి విధానానికి వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలని ఉపాధి హామీ కూలీలను పని దినాలను తగ్గిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తూ వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకకుండా కార్పొరేట్లకు ఊ డిగము చేసే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తా ఉండండి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా 14 రకాల సరుకులను ఇవ్వాలని గ్యాస్ సిలిండర్ పెట్రోలు నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని ఆ విధంగా ప్రజలను ప్రభుత్వంపై పోరాటం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్నద్ధం చేయాలన్నారు చేయాలని ఆయన ప్రజలు రైతు కార్మిక వ్యవసాయ కూలీల ప్రజా సమస్యల పైన రానున్న రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని కార్మికులను కూలీలను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వహించే పనుల్లో ఉందని జులై ఒకటో తేదీన పెద్ద ఎత్తున పోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మా మహాసభలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ మాట్లాడారు అనంతరం మండల ప్రతినిధులు చర్చలు
జరిపి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నికజిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కందుకూరి జగన్ అంజయ్య ఉపాధ్యక్షులుగా శ్రీనునాయక్, బేకరీ అంజయ్య, బి శివ, సహాయ కార్యదర్శిగా సిహెచ్ జంగయ్య, శ్యాంసుందర్ కుమార్, కమిటీ సభ్యులుగా కాళ్ల జంగయ్య, బీజాని అజయ్, బస్సు ఆవుల యాదయ్య, కాపురం దయ్యాల గణేష్, కావాలి జగన్, సిహెచ్ పుష్ప, సత్యం కావాలింజనేయులు, ఏ రవి, పి నరసింహ, సైదమ్మ అంబేద్కర్ దేవయా లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో
ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లాప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బాక రామచందర్, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస్ ఆవాజ్ నాయకులు మహమ్మద్ బాబు రాజు ఏటూరి కురుమయ్య మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## చర్లపల్లి డివిషన్‌లో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి...ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)**
చర్లపల్లి డివిజన్‌కు చెందిన పలు కాలనీలలో ఎన్నో సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు బయటకు వెళ్లక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించడంతో పాటు టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేయించారు. ఈ పనులు వేగంగా ప్రారంభమై సజావుగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ ఘట్కేసర్ పరిధిలోని రాంపల్లి పర్యటించి అక్కడి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం



మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ వాణితో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చర్లపల్లి డివిజన్ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనుల అమలులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు.ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే తమ లక్ష్యమని, చర్లపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తెల్ల శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, కాలనీ వాసులు సి.హెచ్. సురేందర్ రెడ్డి,
కె. కృష్ణా రెడ్డి, డి. భూమ్ రెడ్డి, అధ్యక్షులు
సి.హెచ్. వెంకట్రాం రెడ్డి, కార్యదర్శి
వి. జీవన్ రెడ్డి, కోశాధికారి
బి. సుదర్శన్, ఉపాధ్యక్షులు
సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, పి. పవన్ కుమార్ రెడ్డి, కె. సాయినాథ్ రెడ్డి,
BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యల కోసం అధికారుల చర్యలు

**నాగారం, జూన్ 15:-(జర్నలిస్ట్ డైరీ)**
భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు నిల్వ ఉండే ప్రాంతాలను సోమవారం మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్, హైడ్రా అధికారులతో కలిసి సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంగతుర్తి రవి. భారీ వరదల ముంపు బారిన పడకుండా శాశ్వత పరిష్కారం గా ఎస్ఎన్డిపి ప్రాజెక్టు ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా తుంగతుర్తి రవి అధికారులను కోరారు.
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించినప్పుడు నీరు నిల్వకుండా ఉండేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను పరిశీలించడానికి మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులతో కలిసి పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్తంగా పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ రహదారితో పాటు మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో గతంలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి, నీటి పారుదల పరిస్థితులను పరిశీలించారు. తుంగతుర్తి రవి అధికారులకు ఆయా ముంపు ప్రాంతాలను చూపించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వర్షాకాలంలో వరద నీరు వేగంగా వెళ్లిపోయేలా



డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అడ్డంకులను తొలగించడం, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అలాగే ఈ వరదలకు శాశ్వత పరిష్కారంగా ఎస్ఎన్డిపి ప్రాజెక్టును నిర్మించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తే వరదలకు చెక్ పెట్టొచ్చని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి, భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎసీపి మోహన్ కుమార్, సిఐ శంకరయ్య, ట్రాఫిక్ సిఐ రవీందర్, హైడ్రా అధికారి మోహన్ రావు, మున్సిపల్ ఈఈ రమేష్ బాబు, డిఈ సాయినాథ్ గౌడ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, వర్క్ ఇన్స్పెక్టర్ లు, మున్సిపల్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది, డిఆర్ఎఫ్ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, అంజిరెడ్డి, బర్రె నాగరాజు, సోమయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# కొందుర్గు అభివృద్ధి పథం... రాబోయే రోజుల్లో మరో కోకాపేట ఖాయం

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-అసాధ్యమన్న లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును సుసాధ్యం చేశాం: ఎమ్మెల్యే**
**-గంగన్నగూడ వద్ద రూ.1.20 కోట్లతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్ ప్రారంభం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 15 (జర్నలిస్ట్ డైరీ) :** ఉమ్మడి కొందుర్గు మండలం సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, కొంత మంది పాలకులు అసాధ్యమన్న లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును తాము సుసాధ్యం చేసి చూపించామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో కొందుర్గు ప్రాంతం మరో 'కోకాపేట'గా మారడం ఖాయమని ఆయన అభివర్ణించారు. సోమవారం కొందుర్గు మండలం గంగన్నగూడ వద్ద హెచ్ఎండీఏ నిధులు రూ.1.20 కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల ముఖాల్లో సంతోషం చూడడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సుమారు 20 నుండి 30 గ్రామాలకు ప్రధాన వారధిగా ఉండే ఈ హై లెవెల్ బ్రిడ్జ్ పనులను కేవలం నాలుగు నెలల రికార్డు సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి వర్షాకాలంలో రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అవస్థలకు నేటితో తెరపడిందని హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా, భూమికి ఆరు మీటర్ల ఎత్తులో ఈ బ్రిడ్జ్‌ను నిర్మించినట్లు తెలిపారు.

**సీఎం రేవంత్ రెడ్డి సహకారంతోనే నిధులు**

ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను అసెంబ్లీలో గళమెత్తానని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు, హెచ్ఎండీఏ కమిషనర్ సహకారంతో నియోజకవర్గానికి సుమారు 20 హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం అన్ని బ్రిడ్జిల పనులు ముగింపు దశకు చేరుకున్నాయన్నారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు రాకపోయినా బాధ్యతగా పనిచేశారని ఆయన అభినందించారు. ప్రస్తుతం రావిరాల, తంగళ్ళపల్లి, టేకులపల్లి తదితర బ్రిడ్జ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కూడా పూర్తి కాబోతుందన్నారు. అభివృద్ధికి సహకరించిన అధికారులు, స్థానిక నాయకులు, రైతులు, గ్రామస్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో గతంలో కొందరు అవాకులు చెవాకులు పేల్చారని, ప్రాజెక్టు అసాధ్యమని ఎద్దేవా చేసిన వారే.. నేడు తమ రాజకీయ ఉనికి కోసం అదే ప్రాజెక్టును సందర్శిస్తూ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఒక మహిళా ఎంపీ మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో మీ ఎమ్మెల్యే ఒక పిచ్చోడు అన్నట్లుగా వ్యవహరించారని, అలాంటి వారు నేడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు. ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు డ్రామాలు ఆడుతున్నారో ప్రజలకు అన్నీ తెలుసని చురకలంటించారు. ?మరోవైపు పగటి వేషగాడిలా ఒకరు వస్తుంటారని, ఒకటి రెండు హైమాస్ట్ లైట్లు వేసి గ్రామాల్లో తిరుగుతూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గడిచిన 12 ఏళ్ల పాలనలో ఏం చేశాయో.. తన హయాంలో గడిచిన రెండున్నరేళ్లు, రాబోయే రెండున్నరేళ్లలో జరిగే అభివృద్ధి ఏమిటో ప్రజల ముందు ఉంచుతామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తాను ప్రజల పక్షానే నిలబడతానని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే అలవాటు తనకు ఉందన్నారు. రాబోయే రోజుల్లో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సర్పంచి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ...గంగన్నగూడ హై లెవల్ బ్రిజ్ పనులు శరవేగంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే శంకర్ కు, అధికారులకు, కాంట్రాక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. బ్రిడ్జి లేక గతంలో విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు ఎన్నో అవస్థలు పడ్డారని, ప్రజల అవసరాలను ఎమ్మెల్యేకు వివరించడంతో వెంటనే స్పందించి బ్రిడ్జి పనులను పూర్తి చేయించడం మా అదృష్టమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సైతం గడిచిన రెండున్నర ఏళ్లలో ఎమ్మెల్యే చాలా తీర్చారు అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తమ గ్రామం ఎల్లవేళలా రుణపడి ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు ఎమ్మెల్యే పనితీరును ప్రజలకు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ సాదిక్, జితేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గంగన్నగూడ గ్రామ పెద్దలు భారీగా పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ సమస్యలు పరిష్కరించాలి...మంత్రి దుద్దిళ్ళకు విజ్ఞప్తి...



**నాగారం, జూన్ 15:- (జర్నలిస్ట్ డైరీ) :** సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మాజీ మేయర్ తోటకూర అజేయ్ యాదవ్ తో కలిసి కౌకుట్ల జీవన్ రెడ్డిలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగారం డివిజన్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై చర్చించి, డివిజన్ సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఓటర్ పేరు ఉండాలి...

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**



**కడ్తాల్,జూన్15 (జర్నలిస్ట్ డైరీ) :** ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఓటర్ పేరు తప్పకుండా ఉండేటట్లు చూడాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మైసిగండి ఎస్.కె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని 271 పోలింగ్ బూతులకు చెందిన ఏజెంట్లకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏజెంటు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. అర్హులైన ప్రతి ఓటర్లు తప్పిదాలు జరగకుండా చూడాలని చెప్పారు. బూత్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూతు ఏజెంట్లకు దిశ,నిర్దేశం చేశారు. ఈ టిపిసిసి ఇన్చార్జ్ సతీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు బట్టు కిషన్ రెడ్డి,యాట నరసింహ, ఆమనగల్లు మండల పార్టీ అధ్యక్షుడు తెలగమల్ల జగన్,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మామయ్య, వాటర్ బాబా,మహేష్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్చితే 5 ఏళ్లు ఇంటి పన్ను ఉచితం!

**పిట్టలగుడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి వినూత్న నిర్ణయం**
**సొంత డబ్బులతో ఇంటి పన్ను చెల్లిస్తా...**



**గుర్రంపోడు, జూన్15 (జర్నలిస్ట్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల చేరికలను పెంచేందుకు గుర్రంపోడు మండలం పిట్టలగుడెం గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి వినూత్న నిర్ణయంతో ముందుకొచ్చారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే కుటుంబాలకు ఐదేళ్ల పాటు ఇంటి పన్నును తన సొంత నిధులతో చెల్లిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. సోమవారం పిట్టలగుడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల చేరికల పెంపుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో మాట్లాడిన సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించే కుటుంబాలకు సంబంధించిన ఇంటి పన్నును ఐదేళ్ల పాటు తన వ్యక్తిగత నిధులతో చెల్లిస్తానని ప్రకటించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలులో కూడా ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు."ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతోంది. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే నా లక్ష్యం. ప్రభుత్వ బడులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరగాలి" అని సర్పంచ్ పేర్కొన్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ అపూర్వ నిర్ణయాన్ని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇది ఆదర్శప్రాయ చర్యగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అక్కెనపల్లి నరసింహ, ఉపాధ్యాయులు కె. నాగలక్ష్మి, పి. శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## మానసిక వ్యాధిగ్రస్తులకు సమాజం అండగా నిలవాలి





**నాగోల్, జూన్15 (జర్నలిస్ట్ డైరీ) :** సమాజంలో ఒక రుగ్మతతో బాధపడుతున్న మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా ప్రతి ఒక్కరూ నిలవాలని ప్రముఖ ఉస్మానియా సైక్రియాటిస్ట్ డాక్టర్ లోకేష్ చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మీన్స్ మెంటల్ హెల్త్ కేర్ హోమ్ ను సోమవారం రామంతపూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు హోమ్ కేర్ లో చికిత్స పొందుతున్న మానసిక వ్యాధిగ్రస్తులను పరిశీలించారు. మానసిక వ్యాధిగ్రస్తులను పలు ప్రశ్నలు అడిగి వారి మానసిక స్థితిగతులను పరిశీలించారు. అనంతరం డాక్టర్ లోకేష్ చౌహాన్ మాట్లాడుతూ... హోమియోపతి వైద్య విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మానసిక వ్యాధిగ్రస్తులకు హోమియోపతిలో కూడా చికిత్స అందించాలని వారు అన్నారు. ఈ మెయిన్స్ మెంటల్ హెల్త్ కేర్ లో డాక్టర్ జ్ఞాన ప్రకాష్ సంవత్సరాలకు పైగా వీరికి చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇది నిజంగా గొప్ప విషయమని, వైద్య విద్యార్థులుగా మీరు ఇలాంటి వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించి సేవ నిరీతిని చాటాలని హితవు పలికారు. అనంతరం జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఈ హెల్త్ కేర్ సెంటర్ ని నిర్వహిస్తున్నానని ఇలాంటీ వారికి మాతోపాటు సమాజం కూడా అండగా ఉండి ఆదుకోవాలని కోరారు. మానసిక రోగులకు వైద్యం అందించడానికి ముందుకు వచ్చిన హోమియోపతి వారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య ఆంధ్ర ఉద్యమకారులు కుమార్ చౌదరి యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరగాలి

**మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్**



**మిడ్జిల్, జూన్ 15, (జర్నలిస్ట్ డైరీ) :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిశీలించారు.ఈ సందర్భంగా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, "ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు వారి వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి పారదర్శకంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని పేర్కొన్నారు.అలాగే ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిశీలించి, బాధితులకు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని తెలిపారు.జిల్లా ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజినెస్

# ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం..

**భారీగా లాభపడ్డ భారత స్టాక్ మార్కెట్లు..**

**సెన్సెక్స్ 736 పాయింట్లు లాభం**



భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం మార్కెట్లకు భారీ బలాన్నిచ్చింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 736 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 231 పాయింట్లు లాభపడింది. సెన్సెక్స్ ఉదయం 76,725.27 పాయింట్లవద్ద లాభాల్లోనే ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,821.07 గరిష్ఠాన్ని తాకింది. ఒక దశలో దాదాపు 1200 పాయింట్ల వరకు లాభపడింది.కానీ, చివరలో అమ్మకాల ఒత్తిడి కారణంగా లాభాలు తగ్గాయి. చివరకు సెన్సెక్స్ 736.38 పాయింట్లు లాభపడి, 76,264.33 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా లాభాల బాటలోనే నడిచింది. నిఫ్టీ 231 పాయింట్లు లాభపడి 23,853.90 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ఎటర్నల్, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాలు పొందగా, ఐసీఐసీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, హిందుస్తాన్ యునీలీవర్, సన్ ఫార్మా షేర్లు నష్టాలు చవిచూశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ షేర్లు లాభాలు పొందగా, స్మాల్ క్యాప్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగ చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. సోమవారం బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర అంతర్జాతీయంగా 82 డాలర్ల వద్ద కొనసాగింది. అలాగే ఔన్స్ బంగారం ధర 4338 డాలర్లుగా ఉంది. హార్ముజ్ జలసంధిని తెరుస్తామని ట్రంప్ ప్రకటించడం, ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పదం కుదరడం మారట?్కట్‌కు లాభాలు తెచ్చిపెట్టింది. దీంతో రూపాయి కూడా స్వల్పంగా బలపడింది. సోమవారం డాలర్‌తో రూపాయి విలువ 94.71 వద్ద కొనసాగింది.

# పేలిన బంగారం ధరలు.. ఊహించని విధంగా భారీగా పెరుగుదల

ఆదివారం తగ్గిన బంగారం ధరలు.. సోమవారం ఒక్కసారిగా షాకిచ్చాయి. మరోసారి ధరలు భారీగా పెరిగాయి. ఇరాన్‌తో శాంతి ఒప్పందం చేసుకుంటున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం, ఇరాన్ అధికారులు దీనిని ధృవీకరించిన క్రమంలో బంగారం ధరల్లో ఒడిదొడుకులు నమోదవుతున్నాయి. ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను పెంచనుందనే వార్తల క్రమంలో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయి. సోమవారం ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే..?భారత బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,51,530గా ఉండగా.. సోమవారం ఒక్కరోజే రూ.2450 పెరిగాయి. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,38,900 వద్ద ఉండగా.. నేడు ఒక్కరోజే రూ.2250 పెరుగుదల నమోదు చేశాయి. ఇక హైదరాబాద్ మారట?్కట్లో 24 క్యారెట్ల ధర రూ.1,51,530గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,38,900కి చేరుకుంది.చెన్నై బహిరంగ మార్కెట్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం




రూ.1,53,490కి చేరుకోగా.. సోమవారం ఒక్కరోజే రూ.2290 పెరిగాయి. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,40,700గా ఉండగా.. సోమవారం ఒక్కరోజే రూ.2100 మేర పెరిగాయి. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,51,530గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,38,900 వద్ద కొనసాగుతోంది.ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,680గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,39,050 వద్ద కొనసాగుతోంది. అటు బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగి షాకిచ్చాయి. ఏకంగా రూ.10 వేల మేర పెరిగింది. అనంతరం సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయంటే..ఢిల్లీలో కేజీ సిల్వర్ ధర రూ.2.65 లక్షలుగా ఉంది. నిన్న ఇదే ధర రూ.2.60 లక్షలుగా ఉంది. నిన్నటితో చూస్తే రూ.5 వేలు పెరిగింది. ఇక హైదరాబాద్‌లో నిన్న రూ.2.70 లక్షలుగా ఉండగా.. సోమవారం రూ.2.80 లక్షలుగా ఉంది. ఇక చెన్నైలో కూడా కేజీ వెండి ధర రూ.2.80 లక్షల వద్ద కొనసాగుతోంది.

# అమెజాన్‌లో పెరిగిన ద్విచక్ర వాహన సేల్స్

ముంబై,

ఈ- కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ద్విచక్ర వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కస్టమర్లు ఎగబడి బుకింగ్ చేసుకోవడంతో గడిచిన ఏడాదికాలంలో ద్విచక్ర వాహన అమ్మకాలు రెండింతలు పెరిగాయని తాజాగా వెల్లడించింది. ప్రీమియం, ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక డిమాండ్ నెలకొన్నదని పేర్కొన్నది. ప్రస్తుతం కంపెనీ ప్లాట్‌ఫాంలో 20కి పైగా ఎలక్ట్రిక్, ప్రీమియం, కమ్యూటర్ సెగ్మెంట్‌కు చెందిన ఉన్నాయి.



# పాక్ బౌలర్ గొంతు పట్టుకున్న టీమిండియా ప్లేయర్.!!

హై-వోల్టేజ్ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 171 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. వరుస వికెట్లు కోల్పోతూ కేవలం 106 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత మహిళల జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయాన్ని నమోదు చేసి టోర్నమెంట్‌లో శుభారంభం చేసింది. అయితే ప్రస్తుతం ఈ మ్యాచ్‌కు సంబంధించిన వీడియో అంటూ ఒకటి వైరల్ అవుతుంది. మ్యాచ్ మధ్యలో పాకిస్తాన్ బౌలర్.. భారత బ్యాటర్ మీదకు దూసుకెళ్లడం.. అదే సమయంలో భారత ప్లేయర్ పాక్ ప్లేయర్ గొంతు పట్టుకోవడం చకచకా జరిగిపోతాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా అయిన ఎక్స్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతుంది. అయితే ఇది నిజమైన వీడియో కాదు. ఏఐతో సృష్టించిన వీడియో. భారత్, పాకిస్తాన్ మహిళల జట్ల మధ్య జరిగిన పోరులో ఇటువంటి సంఘటన అస్సలు చోటుచేసుకోలేదు. ఈ వీడియోను క్షణ్ణంగా పరిశీలిస్తే మీకు కూడా అర్థం అవుతుంది. మొదట మైదానంలో



ఇద్దరు భారత బ్యాటర్లే కనిపిస్తారు. అనంతరం ముగ్గురు బ్యాటర్లు కనిపిస్తారు. ప్రస్తుతం బై రన్నర్ నిబంధన లేదు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో బ్యాటింగ్‌కు చెందిన జట్టు నుంచి కేవలం ఇద్దరు బ్యాటర్లు మాత్రమే మైదానంలో ఉంటారు. కానీ, ఇక్కడ భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు గ్రౌండ్‌లో కనిపిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత రోజురోజుకూ సరికొత్త పుంతలు తొక్కుతోంది. సరదా కోసం క్రియేట్ చేసే డీప్‌ఫేక్ వీడియోలు ఫర్వాలేదు కానీ.. కొన్నిసార్లు రెండు దేశాల మధ్య, క్రీడాకారుల మధ్య లేనిపోని భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఇవి తయారవుతుండటం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. తాజాగా మహిళల ప్రపంచ కప్ లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు దేశాల ప్లేయర్లు మైదానంలో తీవ్రంగా గొడవ పడినట్లు, ఒకరిపైకి ఒకరు దూసుకెళ్లినట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే, ఈ వీడియోపై క్రీడా విశ్లేషకులు, ఫ్యాక్ట్ చెక్ టీమ్స్ స్పందించాయి. వాస్తవానికి భారత్-పాక్ మ్యాచ్‌లో ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోలేదని, నెట్టింట సర్క్యులేట్ అవుతున్న ఆ వీడియో కేవలం ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తేల్చారు. మైదానంలో గొడవ జరగకపోయినప్పటికీ.. మైదానం వెలుపల ఉన్న రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం మ్యాచ్‌పై స్పష్టంగా కనిపించింది. గతంలో మాదిరిగానే ఈసారి కూడా మ్యాచ్ ముగిసిన తర్వాత భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు ఒకరికొకరు కరచాలనం చేసుకోలేదు.

## స్పోర్ట్స్

# సూపర్ ఓవర్‌లో ఓడిన ఇండియా..

**లంక క్రికెటర్లతో సూర్యవంశీ ఘర్షణ.**




**దంబుల్లా**

ముక్కోణపు వన్డే టోర్నీలో ఇండియా-ఏతో ఇవాళ జరిగిన రసవత్తర మ్యాచ్ లో శ్రీలంక-ఏ జట్టు సూపర్ ఓవర్‌లో విక్టరీ కొట్టింది. తొలుత ఇద్దరి మధ్య మ్యాచ్ టై కాగా, ఆ తర్వాత సూపర్ ఓవర్ ఆడారు. సూపర్ ఓవర్‌లో శ్రీలంక విధించిన లక్ష్యాన్ని భారత్ అందుకోలేకపోయింది. సూపర్ ఓవర్‌లో ఏడు రన్స్ తేడాతో ఇండియా ఓడింది. తొలి మూడు బంతులను షెడ్జ్ ఆడగా, చివరి మూడు బంతులను సూర్యవంశీ ఆడారు. కానీ అతను కేవలం 5 రన్స్ మాత్రమే చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత శ్రీలంక ప్లేయర్లు, సూర్యవంశీ మధ్య వాగ్వాదం జరిగింది. సూర్యవంశీ, లంక ప్లేయర్లు ఒకర్ని ఒకరు తోసుకున్నారు. ఓ లంక ప్లేయర్ ఆ గొడవను ఆపాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా 49.2 ఓవర్లలో 265 రన్స్ చేసి ఆలౌటైంది. అయితే చేజింగ్‌లో తగ్గాఫార్ నడిచింది. ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా పోరాడాయి. నిర్ణీత 50 ఓవర్‌లో శ్రీలంక ఏ జట్టు 9 వికెట్లు కోల్పోయి 265 రన్స్ చేసింది. ఆఖరి బంతికి రెండు రన్స్ అవసరం కాగా, చమిక గుణశేఖర రనౌట్ అయ్యాడు. దీంతో మ్యాచ్ టై అయ్యింది. మ్యాచ్ టై కావడంతో.. శ్రీలంక, భారత కెప్టెన్లు సూపర్ ఓవర్ ఆడేందుకు సముఖత వ్యక్తం చేశారు. కాసేపు మైదానంలోనే అంపైర్లతో చర్చ జరిగింది. అప్పటికే లైట్ డిమ్ కావడం వల్ల సూపర్ ఓవర్ జరుగుతుందో లేదో టెన్షన్ ఉండే. కానీ సూపర్ ఓవర్‌లో ఫస్ట్ శ్రీలంక బ్యాటింగ్ చేసింది. భారత పేసర్ అర్షద్ ఖాన్ ఆ ఓవర్ వేశాడు. ఆ సూపర్ ఓవర్‌లో శ్రీలంక వికెట్ నష్టపోకుండా 16 రన్స్ స్కోరు చేసింది. 17 రన్స్ టార్గెట్‌తో సూపర్ ఓవర్‌లో బరిలోకి దిగిన భారత్.. కేవలం 10 రన్స్ మాత్రమే చేసింది. దీంతో శ్రీలంక ఏ జట్టును విజయం వరించింది. ఇండియన్ ఇన్నింగ్స్‌లో సూర్యవంశీ 21, రుతురాజ్ 37, సూర్యాంశ్ షెడ్జ్ 72, విప్రాజ్ నిఘమ్ 51 రన్స్ చేశారు. చేజింగ్‌లో లంక బ్యాటర్ సమరవిక్రమ అద్భుత బ్యాటింగ్ చేశాడు. అతను కీలకమైన 93 రన్స్ చేశాడు. లంక బ్యాటర్లలో డిక్‌వెల్ల 37, ఫెర్నాండో 22, వనుస సహాన్ 25 రన్స్ చేశారు. అయితే థ్రిల్లింగ్‌గా సాగిన మ్యాచ్‌లో చివరకు ఎందుకు ఘర్షణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. సూర్యవంశీ, షెడ్జ్ జోడిని సూపర్ ఓవర్‌లో విజయవంతంగా లంక బౌలర్లు అడ్డుకోగలిగారు.

# అమ్మ ఫోన్ వస్తే ఎత్తాల్సిందే..

**తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి**

అఫ్ఘానిస్థాన్‌తో తొలి వన్డే ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానమిస్తుండగా.. అతడి తల్లి నుంచి ఫోన్ వచ్చింది. దాంతో ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపిన నితీశ్.. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ధర్మశాల వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘన విజయం సాధించి.. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా యంగ్ ఆల్ రౌండర్, తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నాడు. నితీశ్ విలేకరులతో మాట్లాడుతుండగా.. అతడి తల్లి ఫోన్ చేసింది. దీంతో ప్రెస్ మీట్ ఆపేసిన అతడు.. తల్లితో ఫోన్ మాట్లాడాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మీడియా




సమావేశంలో రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న సమయంలో నితీశ్ కుమార్ రెడ్డి ఫోన్ మోగింది. అమ్మ నుంచి కాల్ వచ్చిందని గుర్తించిన అతడు.. ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపి ఫోన్ లిఫ్ట్ చేశాడు. ఈ విషయాన్ని విలేకరులకు చెప్పాడు. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. అనంతరం మీడియా ప్రతినిధులకు చిరునవ్వుతో సారీ చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. నితీశ్ కుమార్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. . 'మన తెలుగును ప్రపంచ వేదికపై హైలైట్ చేస్తున్నాడు', 'నితీశ్‌కు అమ్మ అంటే ఎంత ప్రేమో..' , 'అమ్మ నుంచి కాల్ వస్తే ఎత్తక తప్పదు మరీ' అని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరిగిన తొలి వన్డేను వర్షం కారణంగా.. 25 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ జట్టు 194 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్రంలోనే గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబె తలో 3 వికెట్లతో సత్తాచాటారు. నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం టీమిండియా 22.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(84లి), కేఎల్ రాహుల్(39లి) రాణించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించి

జర్నలిస్ట్ డైరీ తెలుగు దినపత్రిక

# పెద్ది కలెక్షన్ల దూకుడు

## మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. మొదటి వారం తర్వాత వీక్‌డేస్‌లో కొంత మందగించిన కలెక్షన్లు, రెండో వీకెండ్‌లో మళ్లీ ఊపందుకోవడం విశేషం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, విడుదలైన 11వ రోజు ఆదివారం 'పెద్ది' మరోసారి బలమైన ప్రదర్శన కనబరిచింది. దేశవ్యాప్తంగా సుమారు 4,133 షోల ద్వారా రూ.9.20 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించినట్లు సమాచారం. దీంతో భారతీయ బాక్సాఫీస్ వద్ద 11 రోజుల్లో ఈ చిత్రం రూ.216 కోట్ల నెట్, రూ.256.23 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' మంచి స్పందనను అందుకుంటోంది. విదేశీ మార్కెట్లలో ఇప్పటివరకు సుమారు రూ.51.75 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం రూ.307.98 కోట్ల గ్రాస్ కలెక్షన్లను తన ఖాతాలో వేసుకున్నట్లు సమాచారం. మరోవైపు చిత్ర బృందం మాత్రం మొత్తం వసూళ్లు రూ.393 కోట్లకు చేరుకున్నాయని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రూ.195.30 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదైనట్లు సమాచారం. ఇది సినిమా విజయానికి కీలకంగా మారిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.

రెండో వీకెండ్‌లో కలెక్షన్లు మళ్లీ జోరందుకోవడంతో 'పెద్ది' మరిన్ని రికార్డుల దిశగా పయనిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఫుల్ రన్ ముగిసే నాటికి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష


## రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్

సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్ప వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్ప చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.



# కర్నూలులో నాగబంధం యూనిట్ సందడి

కర్నూలు నగరంలో నాగబంధం చిత్ర బృందం సందడి చేసింది. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అనంత పద్మనాభ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు పాల్గొన్నారు. సినిమా ప్రమోషన్‌ను కర్నూలు నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని సినీనటులు తెలిపారు. యువతకు పురాణ కథలు, దేవాలయాల గురించి సినిమాలో చూపించామన్నారు. జులై 3వ తేదీన ఈ చిత్రం విడుదలవుతుందని, అందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి బురుజు వద్ద హీరోయిన్ డ్యాన్స్‌తో సందడి చేశారు.




# సినిమాలు మానేసి హిమాలయాలకు వెళ్లిపోదాం అనుకున్నా ..

## నివేదా పేతురాజ్ ఎమోషనల్ కామెంట్స్



తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ నివేదా పేతురాజ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇటీవల జరిగిన 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టకాలం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. 2023లో నేను సినిమాలు పూర్తిగా మానేయాలని అనుకున్నాను. నా జీవితం తప్పుడు దారుల్లో వెళ్తోందని, కొన్ని తప్పు నిర్ణయాలు తీసుకున్నానని అప్పట్లో అనిపించింది. ఆ సమయంలో నేను చాలా కన్ఫ్యూజన్‌లో ఉన్నాను అని వెల్లడించారు.కానీ ఇప్పుడు 'సింగ్ గీతం' సినిమాతో మళ్లీ జీవితంలో సరైన దారిలోకి వచ్చాను. ఈ సినిమా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. నాగ్ అశ్విన్ లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. బహుశా హిమాలయాల్లో ధ్యానం చేసుకుంటూ ఉండేదాన్ని. ఈ సినిమా మంచి ఫలితం ఇస్తుందని నమ్మాను. సినిమా చూసిన తర్వాత నేను భావోద్వేగానికి లోనై ఏడ్చాను అని చెప్పారు. నివేదా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ముఖ్యంగా తప్పు నిర్ణయాలు తీసుకున్నాను , "సినిమాలు మానేద్దాం అనుకున్నాను", "హిమాలయాలకు వెళ్లిపోదాం అనిపించింది" వంటి మాటలు ఆమె వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాల గురించేనా అనే సందేహాలను అభిమానుల్లో రేకెత్తిస్తున్నాయి. కొంతమంది నెటిజన్లు ఆమె విఫలమైన రిలేషన్‌షిప్‌ను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం జీవితంలో ఎదురైన ఒత్తిళ్లు, కెరీర్ పరమైన నిరాశల గురించే మాట్లాడి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే ఈ విషయంపై నివేదా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.ఏదేమైనా, ఒక దశలో సినిమాలకు గుడ్‌బై చెప్పాలనుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ సినిమాల్లో చురుకుగా కనిపించేందుకు సిద్ధమవుతుండటం అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. 'సింగ్ గీతం'తో ఆమెకు కొత్త ఆరంభం లభించిందని, ఇకపై మరిన్ని మంచి పాత్రల్లో ఆమెను చూడాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించా..

## హాట్ టాపిక్‌గా సమంత కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నచిత్రం 'మా ఇంటి బంగారం'. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా సమంత తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తాను గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించానంది సామ్. చాలా తక్కువ టైంలోనే ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు.. ఉత్సాహంగా నా పేరును కేకలు వేస్తూ పిలవడం, నా సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూడటం మొదలుపెట్టారు. ఇదంగా చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆ స్టార్‌డమ్ అనే మాయలో మునిగిపోయానని చెప్పింది సమంత. అంతేకాదు మీడియా నా గురించి రాస్తోంది. ఏడాదికి నేను ఎన్ని సినిమాల్లో నటించాననే విషయాలపైనే ఎక్కువ ఆసక్తి చూపించేదానిని అంటూ చెప్పుకొచ్చింది. హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్ సినిమాలను అందిస్తున్నప్పటికీ తాను అసలు సినిమాకు ఏం ఇస్తున్నానని ఎప్పుడూ కూడా ఆలోచించలేదని చెప్పింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓ వైపు గృహిణిగా, మరోవైపు వీరవనితలాగే ఉగ్రరూపం చూపిస్తూ సాగుతున్న ట్రైలర్ సినిమాలో సామ్‌ను సరికొత్తగా చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. పెళ్లి అయిన అనంతరం పల్లెటూరికి కోడలిగా వెళ్లిన సమంతకి అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి.. తన గతం ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. ప్రముఖ దర్శకుడు సమంత భర్త రాజ్ నిడిమోర్ ఈ కథను రాయగా.. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా పిక్చర్స్ దీనిని నిర్మిస్తోంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465